క్లుప్తంగా

'పల్లా'ను కలిసిన నాయకులు



జనగామ: పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పల్లాతో ు మట్లాడారు.

'ఖర్గే'ను కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను బెంగుళూరులోని అతని నివాసంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించారు.

సమస్యలు పరిష్కరించాలి



జఫర్‌గఢ్: అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పెండ్యాల సమ్మయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు అందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. హమాలీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సతీష్, మధు, యాకుబ్‌పాష పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటుపడాలి



జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు పాటుపడాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని తిమ్మంపేటలో పార్టీ ముఖ్యకార్యకర్తలతో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీజేపీ బలంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేయాలన్నారు. మండల అధ్యక్షుడు తొటి సురేష్‌గౌడ్, పార్టీ నాయకులు రాజశేఖర్, బుర్ర తిరుపతి, కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలి



నర్మెట: కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై ప్రజలు జాగ్రత్త వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎస్ ఆర్ఎం భాగ్య, ఎల్‌టీ మల్లయ్య తెలిపారు. జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ ఆదేశాలతో మండలంలోని మాన్‌సింగ్‌తండా, కొత్తతండాలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 75 మందికి రక్తపరీక్షలు నిర్వహించి 18 మంది జ్వరపీడితులకు మందులను అందజేశారు. సర్పంచ్ శ్రీను, సరిత, విజయశాంతి, స్వరూప, లలిత పాల్గొన్నారు.

నివాళి



జనగామ రూరల్: మండలంలోని మరిగడిలో బీఆర్ఎస్ నాయకుడు సాంబరాజు శివయ్య తండ్రి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గురువారం రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు భూరెడ్డి ప్రమోద్ రెడ్డి పరామర్శించి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, పుట్ట భిక్షపతి, కర్రె భాస్కర్, బాబు ఉన్నారు.



జనగామ: శ్రీనగర్ కాలనీలో..



జనగామ: వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న హంసాత్ ఫౌండేషన్ సభ్యులు, ఏసీపీ



జనగామ: గోపిరాజుపల్లిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప

ముగిసిన నిమజ్జనం

జనగామ: పట్టణంలో గురువారం వినాయక నిమజ్జనం ముగిసింది. వినాయకుని చెంతన నవరాత్రులు పూజలందుకున్న లడ్డూ, ఇతర పూజా సామగ్రిని భక్తులు వేలం పాటల్లో పోటీపడి దక్కించుకున్నారు. కుర్మవాడతో పాటు ఆయా కాలనీల్లో కొలువుదీరిన గణనాథులను నిమజ్జనం కోసం ఊరేగింపుగా నెల్లుట్ల చెరువు వద్దకు తీసుకువెళ్లారు. కోలాటం, నృత్యాలు చేసుకుంటూ డప్పుచప్పుళ్ల మధ్య సంబురాలు జరుపుకున్నారు. వాసవీ కాలనీ ఫేస్–2 గణేశ్ మండపం వద్ద నిమజ్జనం పురస్కరించుకుని నిర్వహించిన వేలంపాటలో బాల్నె రాజుస్వర్ణలత దంపతులు రూ.16,116కు లడ్డూను దక్కించుకున్నారు. భక్తులు వీరేశం, సంతోష్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, రాజేందర్, వెంకట్‌రాజు, సిద్దార్థరెడ్డి, గణేష్ ఉన్నారు. ట్రాక్టర్ షోరూం ప్రతినిధి కొత్తపల్లి సమ్మయ్య, గుండ్లగడ్డ గణేశ్ పందిరి వద్ద ఏసీపీ దేవేందర్ రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్ పూజలు చేశారు. నిమజ్జన ఊరేగింపులో హంసాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి, హిందూ ముస్లిం ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏసీపీ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ఎండీయాకుబ్ పాషా, అంకుశావాలి, అబ్దుల్ మతిన్, ఎండీ జలీల్, అక్బర్, రహీంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో రెండో రోజు కూడా గణపతి నిమజ్జనోత్సవాలు జరిగాయి. నవరాత్రోత్సవాలు ముగిసిన అనంతరం గురువారం కూడా ఆయా గ్రామాల్లో నిమజ్జనాలు నిర్వహించారు. మండలంలోని నెల్లుట్ల చెరువులో జనగామ పట్టణానికి సంబంధించిన గణనాథుల నిమజ్జనం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో కూడా నిమజ్జనోత్సవాలు జరుగగా మండల కేంద్రంలో ఆర్ఎంపీ ఎదునూరి వెంకటేశ్ ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడిని ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు.

ఉండ్రాళ్లతో అభిషేకం

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం పరిధి పెట్రోల్ బంకు సమీపంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నవరాత్రోత్సవాల్లో స్వర్ణకారుల సంఘం ప్రతినిధి తుడిమిళ్ల మహేందర్‌చారీ, స్పందన దంపతులు 101 ఉండ్రాలతో గురువారం అభిషేకం పూజ చేశారు. అనంతరం నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని భజనమండలి ప్రదర్శనలతో ఊరేగింపుగా నిమజ్జనం కోసం తరలించారు.

గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

బచ్చన్నపేట: నవరాత్రులు భక్తులచే ఘనమైన పూజలందుకున్న గణనాథుడు బుధ, గురువారాల్లో బ్యాండ్ చప్పుళ్లు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా గంగమ్మ ఒడికి చేరారు. మండలంలోని పలు వినాయక మండపాలవద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలతోపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



లింగాలఘణపురం: గణపయ్యతో చిన్నారులు



జనగామ: ట్రాక్టర్ షోరూం నుంచి గణపతి విగ్రహాన్ని తరలిస్తున్న బాధ్యులు



దేవరుప్పుల: వినాయకుడికి ఉండ్రాళ్లతో అభిషేకం



జనగామ: గుండ్లగడ్డ గణేశ్ మండపంలో పూజలో ఏసీపీ, సీఐ



జనగామ: వాసవీకాలనీ ఫేజ్–2లో వేలంలో లడ్డూ దక్కించుకున్న బాల్నె రాజు



జనగామ: 5వ వార్డులో..



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నియామకం



బుచ్చిబాబు

స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారిగా శివునిపల్లికి చెందిన ఐత బుచ్చిబాబును నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుచ్చిబాబు గురువారం శివునిపల్లిలో విలేకరులతో మాట్లాడారు. సంఘం జిల్లా కోశాధికారిగా నియామకం కావడం సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల న్యాయమైన హక్కుల సాధనకు ప్రత్యేక చొరవతో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు జొన్నల రాజేశ్వరరావు, మండల నాయకులు పార్శి కృష్ణారావు, నాగబండి వెంకట్రాంనర్సయ్య, పాలకుర్తి సోమశేఖర్, కూరెల్లి కృష్ణమూర్తి, కృష్ణారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ మాసోత్సవం

చిల్పూరు: తల్లిపాలే శిశువుకు శ్రేష్ఠమని సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవాలను మండల సూపర్ వైజర్ దూలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా అందజేస్తున్న సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి అజీజ్‌పాషా, అంగన్‌వాడీ టీచర్ గుర్రం నీనా, మంద రేణుక, సట్ల కవిత, ప్రవళిక, ఆయాలు, ఆశలు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి భగత్‌సింగ్



రఘునాథపల్లి: దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశంయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కోమళ్లలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశంయాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికంబం ఎక్కిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. కోమళ్ల రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ మంజూరు చేయించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డివాము దగ్ధం



బచ్చన్నపేట: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని పోచన్నపేటలో గురువారం చోటు చేసుకుంది. రైతు బండి బాలకృష్ణ వ్యవసాయ బావివద్దగల గడ్డివాముకు నిప్పంటుకుని మంటలు లేవడంతో గమనించిన రైతు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాడు. దీంతో సంఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్‌మన్ వి.సుధాకర్, ఫైర్‌మన్‌లు బి.కరుణాకర్, ప్రశాంత్, ఆపరేటర్ నర్సింహకు స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

'కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు'



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల: తెలంగాణ కోసం పాటుపడిన విద్యార్థి, యువతకు తీరని అన్యాయంచేసిన కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి లకావత్ తండాలో బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు చూసి కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరిస్తుంటే అధికార పార్టీ అణిచివేత చర్యలకు పాల్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుతున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, గ్రామ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు బోడ యాకన్న, ఆజ్మీరా కృష్ణ, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్,రెడ్డి రాజుల రమేశ్, ఉమేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ముందంజలో ఉండాలి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భిక్షపతి

చిల్పూరు: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కల్నల్ డాక్టర్ భిక్షపతి అన్నారు. చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వర స్వామిని గురువారం భిక్షపతి–స్వరూప దంపతులు దర్శించుకున్నారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజ చేశారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ శ్రీధర్‌రావుల ఆదేశం మేరకు స్వామి వారి శేష వస్త్రాలతో అర్చకులు సన్మానించారు. అనంతరం సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు డాక్టర్ గుర్రపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముదిరాజ్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 6వ తేదీన నిర్వహించే జిల్లా సంఘం ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్‌గా గుర్రపు వెంకటేశ్వర్లు, చీఫ్ ప్రమోటర్‌గా చింతల యాదయ్యను ఎన్నుకోవాలని అన్నారు. కట్ల సదానందం, జంగిటి కుమార్, పులికాశి రాజయ్య, చొప్పరి రాజు, పోలు రఘు, రఘు పాల్గొన్నారు.

అనంత పద్మనాభస్వామి ఉత్సవాలు



అనంత ఒత్తులతో దీపారాధన చేస్తున్న భక్తులు

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్ శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో అనంత పద్మనాభ స్వామి జయంతి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాల భక్తులు పాల్గొని అనంతపద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రాజేష్ భార్గవ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణాల మధ్య స్వామి వ్రతం చేశారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అనంత ఒత్తులతో దీపారాధన చేశారు. కుటుంబాలను చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో రామిని పద్మచిరంజీవులు, పోకల పోషనాథం, బొగ్గారపు వాణిశ్రీశ్రీనివాస్, పేర్వారం సుధాకర్, వంగపల్లి ప్రభాకర్, పబ్బా వీరనారాయణ, శంకర్‌లింగం, గ్రామ భజన బృందం పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటిద్దాం..

నర్మెట / బచ్చన్నపేట: స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో గురువారం మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో , రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచాలని గృహయజమానులకు సూచించారు. నర్మెట జీపీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఏఎస్ఎం గాదెర కరుణ, ఆశలు చంద్రకళ, శ్యామల, మంగ, అంగన్‌వాడీలు సుజాన, విజయలక్ష్మి, వీఓఏలు కల్పన, రంజిత్, రజిత, లలిత, ధనలక్ష్మి వీవో అధ్యక్షురాలు గీత, కార్యదర్శి రాధిక తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కొంగరి రవి అన్నారు. మల్కాపూర్‌లో గురువారం పాఠశాల ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఉప సర్పంచ్ వంశీ, పంచాయతీ కార్యదర్శి పస్నీరు మధుసూదన్, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి, వెన్నం మాధవరెడ్డి, అలుగు అశోక్, ఊరడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: ర్యాలీ నిర్వహిస్తున్న బాధ్యులు

బాధిత కుటుంబాలకు పరామర్శ



జనగామ: మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్



బచ్చన్నపేట: శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు



తరిగొప్పుల: బియ్యం అందజేస్తున్న యూత్ సభ్యులు

జనగామ: పట్టణంలోని గుండ్లగడ్డ 29వ వార్డు అధ్యక్షుడు మామిడిపల్లి శంకర్ ప్రసాద్ తండ్రి ఎల్లస్వామితో పాటు మక్దుంబీ గురువారం మృతి చెందారు. కాగా, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్యతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతదేహాలకు నివాళులర్పించారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవెల్లి మధు, మైనారిటీ ప్రెసిడెంట్ సలీమ్, నాయకులు ఉల్లెంగుల నర్సింగ్, పానుగంటి ప్రవీణ్, త్రియంబకేశ్, ఎండి సాజిద్, పులి సాయి, తోట సుభాష్, షకీల్, శివాజీ, నరేష్, లింగమూర్తి, సత్తెయ్య చెన్నోజు పూర్ణ శేఖర్, ఎండి షకీల్, సీసా రాజుతోపాటు తదితరులు ఉన్నారు.

గంగాపురంలో..

బచ్చన్నపేట: మండలంలోని గంగాపురానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎలికట్టె నర్సింహులు (నర్సయ్య) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. కాగా, విషయం తెలుసుకుని ఫోన్‌లో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనలతో కాంగ్రెస్ నాయకులు గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నాయకుడు ఎడ్ల మధుసూదన్ రెడ్డి బాధిత కుటంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. జ్యోతి ఉమాపతి, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఎంపీటీసీలు మసూద్, నల్లగోని బాలకిషన్, మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, జిల్లా యూత్ నాయకులు బందారం క్రాంతి కుమార్, జిల్లా రాములు ఉన్నారు.

బియ్యం అందజేత..

తరిగొప్పుల: అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులను రెయిన్‌బో యూత్ సభ్యులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా 25 కేజీల బియ్యం, 5 కేజీల వంటనూనె అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన జవాన్ మంచినీళ్ల నరేష్ రూ.10,000 బాధిత కుటుంబానికి అందజేశారు. ఉపాధ్యక్షుడు బోగం అనూప్, అక్తర్, జొన్నగోని రవి, జొన్నగోని రాజు, పాకనాటి రాజేందర్, మిండ్లాపురం తరుణ్ ఉన్నారు.

రేబిస్ సోకకుండా టీకాలు తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కమలహాసన్

రఘునాథపల్లి: కుక్క, కోతి, పిల్లి కాటు, గీరడం ద్వారా సోకే ప్రాణాంతక రేబిస్ నివారణ కోసం వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్ట్ ఫోజర్ ప్రొఫైలాక్సిస్ టీకాలు వేయించుకోవాలని మండల వైద్యాధికారి కమలహాసన్ సూచించారు. ప్రపంచ కుక్క కాటు నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని గబ్బెటలో గురువారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్యులు రవితేజ, బిక్కునాయక్, పాండారి, లావణ్య, యశోద, ఎలిజబెత్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.